వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, డిసెంబరు 22, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మహారాష్ట్ర స్థానిక పోరులో మహాయుతి హవా అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ





## దేశ వ్యతిరేకి కాంగ్రెస్!

**అక్రమ చొరబాటుదారులకు అండదండలు ఇస్తోంది**

**అధికారమే ఆ పార్టీ ఏకైక లక్ష్యం: ప్రధాని మోదీ ధ్వజం**

**ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకత వెనుక ఓటు బ్యాంకు రాజకీయం**

**నామ్‌రూప్‌లో రూ.10,601 కోట్ల ఎరువుల కర్మాగారం ప్రారంభం**

నామ్‌రూప్, డిసెంబరు 22: ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఆ పార్టీ నిమగ్నమైందని, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ చొరబాటుదారులు అసోంలో స్థిరపడేందుకు అన్ని విధాలా అండదండలు ఇస్తోందని ఆరోపించారు. అధికారమే కాంగ్రెస్ పార్టీకి ఏకైక లక్ష్యమని, దేశ భద్రత, ప్రజల ప్రయోజనాలు ఆ పార్టీకి ఏమాత్రం పట్టవని ధ్వజమెత్తారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అసోంలో దిబ్రుగడ్ జిల్లా

(మిగతా 2వ పేజీలో)

# రోడ్డు మీద కాదు.. అసెంబ్లీలోనే నీళ్లపై తేల్చుకుందాం

**కృష్ణా-గోదావరి జలాలపై సభలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి సవాల్**

**కృష్ణా జలాల్లో 36 శాతానికి సంతకం పెట్టింది కేసీఆరే: క్షమాపణ చెప్పాలి**

**ఉమ్మడి రాష్ట్రం కంటే పదేళ్ల కేసీఆర్ పాలనలోనే తెలంగాణకు ఎక్కువ నష్టం**

**అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకోవడం నా బాధ్యత**

**ఏపీ ప్రాజెక్టులను పొగిడిన వీడియోలను సభలు జరిగే చోట ప్రదర్శిస్తాం**



హైదరాబాద్, డిసెంబరు 21 : కృష్ణా, గోదావరి జలాల విషయంలో రోడ్లపై నినాదాలు అవసరం లేదని, అసెంబ్లీలోనే నిజాలు%-%నీరును తేల్చుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు నీటి విషయంలో తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాల్లో ఏపీకి 64 శాతం, తెలంగాణకు 36 శాతం చాలని ఒప్పందంపై సంతకం పెట్టింది కేసీఆర్‌నేనని స్పష్టం చేశారు. ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల భవిష్యత్తుకు తూట్లు పొడిచారని విమర్శించారు. ఈ పాపానికి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా, గోదావరి జలాలపై సమగ్ర చర్చ కోసం జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. ఒక రోజు కృష్ణా జలాలపై, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దామన్నారు. ఒక్కో అంశంపై రెండు రోజులైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. సభకు వచ్చి చర్చిస్తేనే కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో ఉన్నట్టని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి,

(మిగతా 2వ పేజీలో)




## 'నేనే వస్తా'.. కాంగ్రెస్ సర్కార్‌పై ప్రత్యక్ష యుద్ధానికి కేసీఆర్ పిలుపు

**నదీ జలాల కోసం మరో ఉద్యమం**

**బహిరంగ సభలతో ప్రజల్లోకి బీఆర్ఎస్**

హైదరాబాద్, డిసెంబర్ 21:వాయిస్ టుడే దాదాపు రెండేళ్ల విరామం తరువాత మీడియా ముందుకు వచ్చిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రత్యక్ష రాజకీయ యుద్ధాన్ని ప్రకటించారు. ఇకపై మౌనంగా ఉండేది లేదని, ప్రజల్లోకి తానే నేరుగా వచ్చి ప్రభుత్వ విధానాలను అడుగడుగునా నిలదీస్తామని స్పష్టం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణకు ద్రోహం చేస్తున్నాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. "ఇవాల్టి వరకు ఒక లెక్క.. రేపటి నుంచి మరో లెక్క" అంటూ కాంగ్రెస్ సర్కార్‌కు హెచ్చరికలు జారీ చేశారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని, భారీ బహిరంగ సభలతో ప్రజల మద్దతు కూడగడతామని వెల్లడించారు. రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టిన కేసీఆర్.. రాష్ట్రంలో వడ్లు కొనడానికి దిక్కులేదని, యూరియా సరఫరా వ్యవస్థ కుప్పకూలిందని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ దందాలపైనే ప్రభుత్వానికి ఆసక్తి తప్ప ప్రజా సమస్యలపై శ్రద్ధ లేదని విమర్శించారు. "ఇంట్లోకి వచ్చి దోచుకుపోతామంటే

(మిగతా 2వ పేజీలో)

# రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం



**హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబరు 21 : శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ఎట్ హోం'సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో తేనీటి విందుపలువురు రాజకీయ, పౌర ప్రముఖులకు రాష్ట్రపతి ఆతిథ్యంరాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తేనీటి విందుకు తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా

(మిగతా 2వ పేజీలో)

# అస్సాంలో కాంగ్రెస్‌పై ఆరోపణలు రాజకీయ ప్రయోజనాల కోసమే

**వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విపక్షాలపై నిందలు: ఖర్గే**

**బీజేపీ పాలనలో భద్రత కుంటుపడితే బాధ్యత ఎవరిది?**

**ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేస్తే ఊరుకోం**



కలబురగి (కర్ణాటక), డిసెంబరు 22: అస్సాంలో కాంగ్రెస్‌పై దేశ వ్యతిరేక కార్యకలాపాల ఆరోపణలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ లబ్ధి కోసం చరిత్రను వక్రీకరిస్తూ మోదీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. అస్సాంను తూర్పు పాకిస్థాన్‌లో కలపాలన్న కుట్రలో

(మిగతా 2వ పేజీలో)

# 420 హామీలను మూసీలో కలిపారా? లేక గాంధీభవన్‌లో పాతరేశారా?

**సోనియా గాంధీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ**

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలుపై ఘాటు ప్రశ్నలు**

**రెండేళ్ల పాలనలో హామీలకు ఏమైంది? అని నిలదీత**

**ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని హెచ్చరిక**



న్యూఢిల్లీ: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, మొత్తం 420 హామీల గతి ఏమైందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని ప్రశ్నించారు. అవి గాలికి వదిలేశారా? మూసీ నదిలో కలిపేశారా? లేక గాంధీభవన్‌లో పాతరేశారా? అంటూ తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ మేరకు ఆదివారం సోనియా గాంధీకి ఆయన ఒక బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రైజింగ్%-%2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వచ్చి అందజేసిన సందర్భంగా, దానికి అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియా గాంధీ ఆకాంక్షించారని గుర్తుచేశారు. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సెప్టెంబర్ 17న తుక్కుగూడలో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఆమె స్వయంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ, ఆ హామీల అమలుపై ఎప్పుడైనా సమీక్షించారా? కనీసం ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసినప్పుడు అయినా వాటి అమలు గురించి ప్రశ్నించారా? అని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని

(మిగతా 2వ పేజీలో)



# మహాలక్ష్మి పథకంతో లాభాల్లోకి ఆర్టీసీ

**ఉచిత ప్రయాణాలతో ఆదాయం పెరిగింది: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**255 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదు**

**ఆర్టీసీ బకాయిల్లో భారీ తగ్గుదల**

**కొత్త బస్సులు, ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహం**

హైదరాబాద్: మహాలక్ష్మి పథకం అమలుతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) లాభాల బాట పట్టిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

(మిగతా 2వ పేజీలో)

# సీఎంకు, టీటీడీ ఛైర్మన్‌కు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు

**కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి 35.19 కోట్లు మంజూరు చేసిన టీటీడీ**

**దీక్ష విరమణ మంటపం, భారీ సత్రం నిర్మాణం చేయనున్నారన్న పవన్ కల్యాణ్**

**మౌలిక సదుపాయలపై భక్తుల నుంచి వినతులు వచ్చాయన్న పవన్ కల్యాణ్**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్ల నిధులను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలియజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత తన ఇలవేల్పు శ్రీ ఆంజనేయ స్వామికి మొక్కులు చెల్లించుకునేందుకు కొండగట్టు క్షేత్రాన్ని దర్శించుకున్నానని, ఆ సమయంలో దేవస్థానంలో మౌలిక సదుపాయాలపై భక్తుల నుంచి వినతులు అందాయని ఆయన అన్నారు. దీనిపై ఆలయం వద్ద అభివృద్ధి పనుల కోసం తాను టీటీడీకి ప్రతిపాదన పంపగా, ఆ మేరకు రూపొందించిన ప్రతిపాదనలకు టీటీడీ ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ నిధులతో భక్తుల సౌకర్యార్థం దీక్ష విరమణ మండపం, 96 గదులతో భారీ సత్రం నిర్మాణం చేపట్టనున్నట్లు పవన్ తెలిపారు. ఈ నేపథ్యంలో నిధులు మంజూరు చేసిన టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, పాలక మండలి సభ్యులు, టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో, జేఈవోలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దేశ వ్యతిరేకి కాంగ్రెస్!

నామ్‌రూప్‌లో రూ.10,601 కోట్ల వ్యయంతో నిర్మించిన భారీ ఎరువుల కర్మాగారాన్ని ఆదివారం ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించారు. అక్రమ చొరబాటుదారులను గుర్తించేందుకు చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ఈ అడ్డంకులు సృష్టిస్తోందని వ్యాఖ్యానించారు. అస్సాం పట్ల కాంగ్రెస్‌కు ఎప్పుడూ సవతి ప్రేమే తప్ప నిజమైన అభిమానం లేదని మోదీ అన్నారు. అస్సామీల అస్తిత్వం, సంస్కృతి, గౌరవం కాంగ్రెస్‌కు పట్టలేదని, వాటి పరిరక్షణకు బీజేపీ మాత్రమే కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "కాంగ్రెస్ అనే విషం నుంచి అస్సాంను కాపాడాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో బీజేపీ ఒక కవచంలా నిలుస్తుంది" అని వ్యాఖ్యానించారు. దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని వెంటాడిన హింసాకాండకు శాశ్వతంగా తెరదించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి కాంగ్రెస్ చేసిన ద్రోహాలు లెక్కకు మించినవని ప్రధాని విమర్శించారు. గత 12 ఏళ్లుగా తమ ప్రభుత్వం వాటిని సరిచేస్తూనే ఉందని, అయినా ఇంకా చక్కదిద్దాల్సిన తప్పిదాలు చాలానే ఉన్నాయని పేర్కొన్నారు. అస్సాం ఆణిముత్యం భూపేన్ హజారికాకు భారతరత్న ప్రకటించడాన్ని కాంగ్రెస్ బహిరంగంగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. "ఆడిపాడే వారికి భారతరత్న ఇస్తున్నారు" అంటూ కాంగ్రెస్ అస్సామీల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని మండిపడ్డారు. అస్సాంలో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటు చేసినప్పటికీ కాంగ్రెస్ దానికీ వ్యతిరేకత వ్యక్తం చేసిందని, పారిశ్రామికీకరణ, కనెక్టివిటీ రాష్ట్ర కలలను సాకారం చేస్తున్నాయంటే ఆ పార్టీకి సహించలేకపోతుందని విమర్శించారు. సభకు మహిళలు భారీగా తరలిరావడం అస్సాంలో మార్పుకు సంకేతమని మోదీ అన్నారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు అస్సాం బ్లాక్ టీ కానుకగా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



### విద్యార్థులతో బోటు షికారు

అంతకుముందు ప్రధాని మోదీ బ్రహ్మపుత్రా నదిలో బోటు షికారు చేశారు. క్రూయిజ్ షిప్‌లో విద్యార్థులతో గంటపాటు 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు పాఠశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. గువాహతిలో అస్సాం ఆందోళన అమరవీరుల స్మారకస్తూపం వద్ద మోదీ నివాళులు అర్పించారు. అక్రమ చొరబాట్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వీరులను స్మరించుకుంటూ వెలిగే నిత్య దీపానికి ప్రణామాలు అర్పించారు. రెండు రోజుల అస్సాం పర్యటనతో ప్రధాని పర్యటన ఆదివారంతో ముగిసింది.

# 'నేనే వస్తా'.. కాంగ్రెస్ సర్కార్‌పై ప్రత్యక్ష యుద్ధానికి కేసీఆర్ పిలుపు



ఊరుకుంటామా?" అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

### పాలమూరు, కృష్ణా జలాలపై మరో ఉద్యమం

నదీ జలాల విషయంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నట్టు కేసీఆర్ ప్రకటించారు. సమైక్యాంధ్ర పాలనలో మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్, టీడీపీలు కలిసి పాలమూరును నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. కృష్ణా నది 300 కిలోమీటర్లు మహబూబ్‌నగర్‌లో ప్రవహిస్తున్నా, రావాల్సిన 174 టీఎంసీల నీటిని అడ్డుకున్నారని తెలిపారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కూడా నిలదీస్తామని స్పష్టం చేశారు.

### సంక్షేమ పథకాల నిర్వీర్యం: కేసీఆర్ ఆరోపణలు

ఆరోగ్యశ్రీ, కేసీఆర్ కిట్, బస్తీ దవాఖానాలు వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నీళ్లు అందించే చెక్‌డ్యామ్‌లను కూల్చివేయడం దారుణమని మండిపడ్డారు. తమ హయాంలో పాలమూరు, నల్లగొండ జిల్లాలను అభివృద్ధి చేశామని, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.

### 20 రోజుల్లో పాలమూరులో భారీ సభ

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉందని పేర్కొన్న కేసీఆర్.. ప్రతిపక్షంగా తమ బాధ్యతను మరింత బలంగా నిర్వహిస్తామని చెప్పారు. వచ్చే 20 రోజుల్లో పాలమూరు జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, ఈ సభ నుంచే కొత్త రాజకీయ ఉద్యమానికి శ్రీకారం చుడతామని కేసీఆర్ ప్రకటించారు.

# మహాలక్ష్మి పథకంతో లాభాల్లోకి ఆర్టీసీ

వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ప్రయాణికుల సంఖ్య పెరిగి, సంస్థ ఆదాయం మెరుగుపడిందని తెలిపారు. ఆదివారం ప్రజాభవన్‌లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తమ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ చార్జీలను రెట్టింపు చేసిందని, ప్రతి మూడు నెలలకోసారి ఆ మొత్తాన్ని చెల్లిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీని బలోపేతం చేయడంతో పాటు కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందన్నారు. సంస్థకు కొత్త బస్సులు సమకూర్చుతున్నామని, ప్రభుత్వ సహకారంతో పాటు సంస్థ స్వయంగా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని, ఈ పథకం మహిళా సాధికారతకు బలమైన తోడ్పాటు అందిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్లకు చేరగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని రూ.660 కోట్లకు తగ్గించామని చెప్పారు. అలాగే సీసీఎస్ బకాయిలను రూ.600 కోట్ల నుంచి రూ.373 కోట్లకు తగ్గించామని వివరించారు. ఉచిత ప్రయాణాల అమలులో మరింత పారదర్శకత తీసుకురావడానికి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని మహిళలకు ప్రత్యేక కార్డులు రూపొందించి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మహిళకు ఈ కార్డు అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైన ఛార్జింగ్ స్టేషన్లను సిద్ధం చేయాలని సూచించారు. గురుకులాలకు కార్పొరేట్ స్థాయిలో సొంత భవనాల నిర్మాణం



చేపడుతున్నామని కూడా తెలిపారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టుల భర్తీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రెగ్యులర్ కండక్టర్, చీఫ్ ఎకౌంట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి కూడా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డ్రైవింగ్ లైసెన్సుల జారీకి సంబంధించి యూజర్ ఛార్జీల వసూలుకు, రవాణాశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం కొత్త వాహనాలు, పన్ను వసూళ్లకు టాబ్స్ మంజూరు చేయాలని ఆయన కోరారు.

## గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

మావోయిస్టులకు మద్దతిచ్చారన్న ఆరోపణలతో గాదె ఇన్నయ్య అరెస్ట్జనగామ జిల్లాలోని అనాథాశ్రమంలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏమావోయిస్టు నేత వికల్ప్ అంత్యక్రియల్లో రెచ్చగొట్టే ప్రసంగం చేశారని అభియోగంఉపా, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదుఎన్ఐఏ కోర్టులో హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీమావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఆదివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి ఆదివారం ఉదయం చేరుకున్న ఎన్ఐఏ బృందాలు, ఆయన్ను గంటకు పైగా ప్రశ్నించి అదుపులోకి తీసుకున్నాయి. ఇటీవల మరణించిన మావోయిస్టు అగ్రనేత కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య మావోయిస్టు ఉద్యమానికి మద్దతుగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారని ఎన్ఐఏ ఆరోపించింది.నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) సంస్థకు మద్దతు కల్పించడం, వారి కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉండటం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలను పురిగొల్పడం వంటి అభియోగాలపై ఇన్నయ్యపై కేసు నమోదు చేశారు. ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా)లోని సెక్షన్లు 13, 29తో పాటు భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు.ఇన్నయ్యపై ఉపా కింద కేసు నమోదు కావడం ఇది మొదటిసారి కాదు. 'భారత్ బచావో' అనే సంస్థలో నాయకుడిగా ఉన్న ఆయనపై 2023లో కూడా ఇలాంటి కేసే నమోదైంది.

## తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే: సీఈసీ




ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవనుందన్న సీఈసీబీహార్‌లోని విజయవంతమైన నమూనాను ఇక్కడ అమలు చేయనున్నట్లు వెల్లడిభారత ఎన్నికల వ్యవస్థకు బూత్ స్థాయి అధికారులే వెన్నెముక అని వ్యాఖ్యపట్టణ ఓటర్ల ఉదాసీనత వల్లే పోలింగ్ శాతం తగ్గుతోందని స్పష్టంఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (ా×=) విషయంలో తెలంగాణ త్వరలో దేశానికే ఆదర్శంగా నిలవనుందని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వో) సమావేశంలో ఆయన మాట్లాడారు. తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే జరగనుందని తెలిపారు.ఇటీవలే బీహార్‌లో ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసిన ప్రక్రియను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. అక్కడ సుమారు 7.5 కోట్ల మంది ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నా, ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదని, రీపోలింగ్ లేదా రీకౌంటింగ్ అవసరం రాలేదని గుర్తుచేశారు. ఈ విజయానికి కారణమైన బీహార్ బీఎల్‌వోలను ఆయన అభినందించారు.భారత ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక అని, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయం వారి నిబద్ధత, కృషిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటానికి ఓటర్ల ఉదాసీనతే ప్రధాన కారణమని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకుంటూ దేశానికి మార్గనిర్దేశం చేస్తున్నారని ప్రశంసించారు.ప్రపంచమంతా భారత ఎన్నికల ప్రక్రియను ఎంతో ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో 90 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 1995లో ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ (×ఐజూా)లో సభ్యదేశంగా చేరిన భారత్, మూడు దశాబ్దాల తర్వాత దానికి ఛైర్మన్‌గా ఎదగడం గర్వకారణమని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మీద కాదు.. అసెంబ్లీలోనే నీళ్లపై తేల్చుకుందాం

ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట వంటి కృష్ణా నదిపైని ప్రాజెక్టుల్లో ఒక్కదాన్నైనా కేసీఆర్ పదేళ్ల పాలనలో పూర్తిచేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. కర్ణాటక నుంచి కృష్ణా నీళ్లు తెలంగాణలోకి ప్రవేశించిన వెంటనే వాటిని వినియోగించాల్సిన బదులు, నీరు రాయలసీమకు వెళ్లాక అక్కడి నుంచి తీసుకునేలా నిర్ణయాలు చేశారని ఆరోపించారు. కమిషన్ల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏపీలోని పట్టిసీమ సహా రాయలసీమ ఎత్తిపోతల పథకాలను కేసీఆర్ స్వయంగా పొగిడారని, ఆ వీడియోలు తమ వద్ద ఉన్నాయని సీఎం తెలిపారు. కేసీఆర్ బహిరంగ సభలు పెట్టే ప్రతిచోటా ఆ వీడియోలను ప్రజలకు చూపిస్తామని స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీకి దోహదం చేసింది కేసీఆర్‌నేనని, ఇప్పుడు మాత్రం ప్రజలను తప్పుదారి పట్టించే మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్థిక పరంగా కూడా కేసీఆర్, కేటీఆర్‌లు తెలంగాణను దెబ్బతీశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై అత్యాచారం చేశారని, భారీ అప్పులు చేసి తెలంగాణను శిథిలావస్థకు నెట్టారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక అప్పుల పునర్వ్యవస్థీకరణ చేసి వడ్డీ భారం తగ్గించామని వివరించారు. కాళేశ్వరం లేకున్నా తమ హయాంలోనే వరి సాగులో తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి వచ్చి నీటి అంశాలపై నిజాయితీగా చర్చించాలన్నదే తమ ఆకాంక్ష అని సీఎం తెలిపారు. రోడ్డు మీద రాజకీయాలు కాదని, సభలోనే నీళ్లు%-%నిజాలు తేల్చుకుందామని మరోసారి స్పష్టం చేశారు.

## రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం

పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్రపతి ఏటా చేపట్టే శీతాకాల పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేశారు.ప్రతి ఏటా శీతాకాల పర్యటన సందర్భంగా రాష్ట్రపతి హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులతో కలిసి 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.డిసెంబర్ 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ ప ర్యటనలో భాగంగా ఆమె పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌కు 'ప్రెసిడెంట్స్ కలర్స్' ప్రదానం చేయడం వంటి అధికారిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. తన పర్యటన ముగింపులో భాగంగా రాష్ట్ర ప్రముఖులకు ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ ఎట్ హోం కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## అస్సాంలో కాంగ్రెస్‌పై ఆరోపణలు రాజకీయ ప్రయోజనాల కోసమే

కాంగ్రెస్ భాగమైందంటూ ప్రధాని చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని ఖండించారు.ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఖర్గే.. కేంద్రంలోనూ, అస్సాంలోనూ బీజేపీ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయని గుర్తు చేశారు. "భద్రత, చొరబాట్ల నియంత్రణ వంటి అంశాల్లో మీరు విఫలమైతే దానికి బాధ్యత ఎవరిది? మీ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై నిందలు వేయడం ప్రధాని స్థాయికి తగదు" అని వ్యాఖ్యానించారు. ప్రతిసారీ విపక్షాలపై బురద చల్లడమే బీజేపీ రాజకీయమని విమర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తోందని ఖర్గే ఆరోపించారు. ఈ పథకం గ్రామీణ పేదలకు జీవనాధారమని, వ్యవసాయ కూలీలు, నిరుపేదలను కార్పొరేట్లకు బానిసలుగా మార్చడానికే మోదీ ప్రభుత్వం ఈ చట్టాన్ని ధ్వంసం చేస్తోందన్నారు. ఉపాధి హామీ చట్టం విషయంలో కేంద్ర వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన మూకదాడి ఘటనను ఖర్గే తీవ్రంగా ఖండించారు. అక్కడి హిందువులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలదేనని పేర్కొన్నారు. ఈ అంశంపై భారత ప్రభుత్వం వెంటనే బంగ్లాదేశ్‌తో చర్చలు జరిపి హిందువుల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మొత్తంగా చూస్తే, అస్సాంలో ఎన్నికల వాతావరణాన్ని రెచ్చగొట్టేందుకు మోదీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. చరిత్రను వక్రీకరించి, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించే ప్రయత్నాలను కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు.

## 420 హామీలను మూసీలో కలిపారా? లేక గాంధీభవన్‌లో పాతరేశారా?

ఆయన ఆరోపించారు. విజన్ డాక్యుమెంట్ పేరుతో కొత్త హామీల పల్లవి అందుకుంటూ ఒకరినొకరు అభినందించుకుంటు న్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు మరోసారి కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న 420 హామీలను మూసీలో కలిపేశారా? లేక గాంధీభవన్‌లో పాతరేశారా? అన్న విషయాన్ని తెలంగాణ ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్త హామీలు ఇచ్చే ముందు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇచ్చిన మాటపై నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నారని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. లేకపోతే కాంగ్రెస్ ప్రకటించిన అభయహస్తమే ప్రజల ఆగ్రహంగా మారి భస్మాసుర హస్తంగా పరిణమించి అధికారానికి దూరం చేస్తుందని పేర్కొన్నారు. గ్యారంటీల పేరుతో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. హామీల అమలులో మోసం చేస్తే భవిష్యత్తులో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తన లేఖలో కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## మహారాష్ట్ర స్థానిక పోరులో మహాయుతి హవా

మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార మహాయుతి ఘన విజయంఅతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ.. 129 స్థానాలు కైవసంఇది మోదీ పాలనకు లభించిన ప్రజామోదమన్న అమిత్ షాఓటమిని అంగీకరించిన విపక్షాలు.. ఎన్నికల సంఘంపై ఆరోపణలుషిండే, అజిత్ పవార్లను బీజేపీ వదిలించుకుంటుందన్న కాంగ్రెస్మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి విజయదుందుభి మోగించింది. మొత్తం 288 నగర పరిషత్, పంచాయతీ స్థానాలకు వెలువడిన ఫలితాల్లో, బీజేపీ 129 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నాయకత్వంలోని మహాయుతి కూటమి ఈ ఎన్నికల్లో స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది.ఈ విజయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. "ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయని, ఈ విజయమే అందుకు నిదర్శనం, ఇది ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం" అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ, "ఈసారి ఎన్నికల్లో నేను ఏ నాయకుడిని, ఏ పార్టీని విమర్శించలేదు. కేవలం నా ప్రణాళికలను వివరించి 100 శాతం సానుకూల ప్రచారం చేశాను. ప్రజలు దానిని ఆమోదించారు" అని తెలిపారు.మరోవైపు, ప్రతిపక్ష కాంగ్రెస్, శివసేన (యూబీటీ) తమ ఓటమిని అంగీకరించాయి. మహాయుతి గెలుపునకు ఎన్నికల సంఘం సహకరించిందని ఆరోపించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కల్... బీజేపీ మిత్రపక్ష నేతలైన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లకు హెచ్చరిక జారీ చేశారు. "బీజేపీ సాధించిన ఈ విజయం షిండే, అజిత్ పవార్లకు ఒక మేల్కొలుపు. బీజేపీ నూటికి నూరు శాతం ఈ ఇద్దరు మిత్రపక్ష నేతలను వదిలించుకుంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు.దాదాపు దశాబ్దం తర్వాత జరిగిన ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు డిసెంబర్ 2, 20 తేదీల్లో పోలింగ్ జరగ్గా, నేడు ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఫలితాలు రాబోయే బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికలకు ముందు మహాయుతి కూటమికి భారీ ఉత్సాహాన్ని ఇచ్చాయి.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం 22 డిసెంబరు 2025




## సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ వారి ఆధ్వరంలో సర్వసభ్య సమావేశం నివేదిక

జూబ్లీహిల్స్, 21 డిసెంబర్ (వాయిస్ టుడే) : బోరబండ జయశంకర్ కమిటీ హాల్ లో పలు తీర్మానులపై ఎన్ ఆర్ పురం సొసైటీ సభ్యులు చర్చించారు... అనంతరం అధ్యక్షులు షేక్ యూసుఫ్ ఉద్దీన్ మాట్లాడుతూ ఎన్ ఆర్ ఆర్ పురం సొసైటీ గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో సేవలను అందిస్తూ సభ్యుల సహకారంతో ముందుకు వెళు తుందని అన్నారు.. కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఎన్ ఆర్ ఆర్ పురం కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు ఐక్యమక్యంగా సొసైటీ అభివృద్ధికి ముందుకు తీసుకివెళ్తునందుకు ఆనందంగా ఉందని తెలిప్యారు.. ఈ సమావేశంలో వినోద్.. షేక్ ఇసుఫ్ ప్రెసిడెంట్.. మహమ్మద్ ఇమామ్ గోరి సెక్రటరీ,.. చెట్ల ఎల్లయ్య వైస్ ప్రెసిడెంట్.. సత్యనారాయణ ట్రెజరర్..

మేనేజింగ్ కమిటీ మెంబర్స్.. అత్తర్ సుల్తానా.. సీ అమృత. సిఎస్ రామ్మోహన్ రావు..అహ్మద్ అలీ. కే సత్తా జి.. సిఎస్ సాయి నాథ్ రావు.. ఎమ్ ఏ రెహ్మాన్. లిసూపర్ వైసరి కౌన్సిల్ మెంబెర్స్.. కే దేవురాజ్.. మోహమ్మద్ కాలీముద్దీన్. టి వేణు గోపాల్ సింగ్.... పాల్గున్నారు



## స్వర్ణ గిరి ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో 45వ దసరా- దీపావళి సమ్మేళనం

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,



యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం స్వర్ణ గిరి ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో 45వ దసరా- దీపావళి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా,హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, కురుమా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్ల అయిలయ్య,ట్రస్ట్ బోర్డు మెంబర్ ఎగ్గే మల్లేష్,రాష్ట్ర కురుమ సంఘం ప్రెసిడెంట్ క్యామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రూప్ 1,2 ,ప్రభుత్వం ఉద్యోగులను సన్మానించారు, ఆ తర్వాత ఏర్పాటు చేసి క్రీడాలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో గెలిచిన కురుమ సర్పంచులకు బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా సత్కరించారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

### సత్య సాయి బాబా సేవ సమితి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం తో దాదాపు 250 మంది కి ఉచితంగా వైద్య పరీక్షలు.



నాచారం (వాయిస్ టుడే):నాచారం లో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం లో నిర్వహించిన వైద్య శిబిరం లో సత్య సాయి బాబా సేవ సమితి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం తో దాదాపు 250 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉంచితంగా మందులు అందించడమే కాకుండా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల అందచేశారు. ఉచితంగా వైద్యం, మందులు మరియు కంటి అద్దాలు అందించడంపై స్థానికంగా ఉన్న పేద ప్రజలు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం అధ్యక్షుడు బండల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు సింగిరికొండ నరసింహ,ప్రధాన కార్యదర్శి బొగ్గారపు రమేష్, కోశాధికారి ఎగిన భాస్కర్, ఉపాధ్యక్షుడు గౌరి శెట్టి నరేందర్, సలహాదారులు జూలూరి శ్రీనివాస్, ఏం.రమేష్, జాయింట్ సెక్రటరీ గుండా మహేశ్వమూర్తి,మీడియా కోఆర్డినేటర్ ఆకుతోటి హరిష్ %శ్రీ, %కార్యవర్గ సభ్యులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రేమ్ కుమార్, సాయి బాబా, శ్రీశైలం, డా. రాజేంద్ర ప్రసాద్, డా. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అధినేత తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన కేసీఆర్ మీడియా సమావేశం బిఆర్ఎస్ఎల్ పి బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశ కార్యక్రమం లో పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం ఇంచార్జి ఆర్ వి మహేందర్ మరియు మహిళా నాయకులు కార్యకర్తలతో పాల్గొన్నారు.

# ఘనంగా టీటీఎస్‌సీఐఏ 5వ సర్వసభ్య సమావేశం విజయవంతం

హైదరాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ మరియు కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ (టీటీఎస్‌సీఐఏ) 5వ సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరై, కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్‌గా నిర్వహించారు. ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం పూర్తి విజయవంతమైంది.

సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేషన్ ఛైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ వెంకట్ రావు బల్మూరి మాట్లాడుతూ, టైప్‌రైటింగ్ నైపుణ్యం నేర్చుకోవడం వల్ల కంప్యూటర్‌పై నిపుణత, వేగవంతమైన పనితీరు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం టైపిస్ట్, స్టెనో ఉద్యోగాలను రద్దు చేసిన నేపథ్యంలో వాటిని పునరుద్ధరించేందుకు తాను నూటికి నూరు శాతం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రియతమ ముఖ్యమంత్రి అభిమతంతో యువ నాయకులకు పూర్తి స్వేచ్ఛ లభించిందని, ఏ సమస్య వచ్చినా పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.




అనంతరం మాట్లాడిన శ్రీ శ్రీశైలం, ఏ సమస్య ఎదురైనా ఖంగారు పడవద్దని, తాను పూర్తిగా అండగా నిలుస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా కుమారి సుష్రిక కూచిపూడి నృత్యంతో గణపతి తాళం ప్రదర్శించి, సభికులను ఆనందంలో ముంచెత్తింది.

సమావేశంలో పాత కమిటీని రద్దు చేసి, కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి శ్రీ సత్యనారాయణ ప్రకటించిన కొత్త కమిటీలో శ్రీ జి.కె. సాగర్ రెడ్డి అధ్యక్షుడిగా, శ్రీ ముహమ్మద్ మసూద్ అలి ప్రధాన కార్యదర్శిగా, శ్రీ పూర్ణ చందర్ రాజు కోశాధికారిగా ఎన్నికయ్యారు. మిగతా సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ప్రతి సమావేశంలోనూ కొనసాగుతున్న సంప్రదాయం మేరకు గత 5 సంవత్సరాలుగా స్టేట్ టాపర్స్‌గా నిలిచిన టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ విద్యార్థులను సత్కరించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ముహమ్మద్ మసూద్ అలి వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు జామిన్ అలి, మాలన్ బీ జ్ఞాపకార్థం నగదు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. అలాగే ఆ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకొచ్చిన గురువులను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశం అసోసియేషన్ సభ్యుల్లో ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ నైపుణ్యాల పరిరక్షణకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.



## నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు ప్రజలు గాంధీ పార్క్ వద్ద నిరసన

### చమర గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయి... ఎమ్మెల్యేలు బీర్ల కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి భువనగిరి పట్టణంలో గాంధీ పార్క్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు ప్రజలు చమర గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆనాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నిటిని పేర్లు మార్చుకుంటూ వాటి ఆనవాళ్లు లేకుండా చేస్తున్న దుశ్చర్యను ప్రజలు గమనిస్తున్నారని,ఈ దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసి జాతిని ఎంత ఐక్యం చేసి శాంతి అహింసా మార్గంలో స్వతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ పేరును కూడా రూపుమాపడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను దేశవ్యాప్తంగా మేధావులు ఉపాధ్యాయులు జర్నలిస్టులు విద్యార్థులు మహిళలు అందరు గమనిస్తున్నారని, అతి త్వరలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మహాత్మా గాంధీ పేరు కొనసాగింపు చేసేంతవరకు అంచలవారిగా ఉద్యమాలు చేపడతామని అన్నారు.



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజా

నాచారం (వాయిస్ టుడే):కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ బిజెపి మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ , బిజెపి రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొనడం జరిగింది.మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,రాజిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, క్రాంతి పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల్లో నూతన శిఖరాలను అధిరోహిస్తున్న ఓయూ



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): సమర్థవంతమైన నాయకత్వంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సులతో ఉస్మానియా యూనివర్సిటీ నేడు నూతన శిఖరాలను అధిరోహిస్తుందనీ ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. నరేష్రెడ్డి అన్నారు. ఈ మేరకు జెనెటిక్స్, బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి కోసం బయోటాక్నాలజీ ఆవిష్కరణలు-2025 అనే ఆంశంపై గత రెండు రోజులుగా ఓయూలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొ నరేష్ రెడ్డి, గౌరవ అతిథిగా ఐసిఏఆర్-ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డా. సుందరం, ప్రొ. ఎం. సత్యనారాయణ స్వామి, ఓఎస్టీ ప్రొ జితేంద్రకుమార్, సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ విజ్ఞులత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి దిశగా జరుగుతున్న బయోటెక్నాలజీ పరిశోధనల్లో అంతర్జాతీయ సహకారాన్ని ఓయూ కొనసాగిస్తుందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సులో 490 మంది ప్రతినిధులు పాల్గొని ప్రపంచంలోని శాస్త్రీయ అన్వేషణలు, భవిష్యత్ సుస్థిర పరిష్కారాలపై చర్చించారు. దీంతో పాటుగా 21 మౌఖిక ప్రదర్శనలు, 177 పోస్టర్ ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ప్రొ సురేఖావాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సింగం ప్రశాంత్, అధ్యాపకులు, పీహెచ్ఏ విద్యార్థులు, పీజి విద్యార్థులు పాల్గొన్నారు.



## సాయి గుప్తా, సంతోష్ నివాసంలో ఘనంగా అయ్యప్ప పడి పూజ

నాచారం (వాయిస్ టుడే):సాయి గుప్త గురుస్వామి, సంతోష్ ల చిలకలగూడలోనీ నివాసంలో అయ్యప్ప అయ్యప్ప స్వామికి అభిషేకం, అయ్యప్ప పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో వారి బృందం అయ్యప్ప స్వాములు భజన పాటలు పడుతూ అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. పడి పూజకు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అయ్యప్ప భజనలు చేస్తూ తన్మయత్వం పొందారు. అన్నదాన ప్రభువు కుటుంబ సభ్యులు మంగమ్మ, రసజ్ఞ, కొండూరి లక్ష్మీనారాయణ గుప్తా గురుస్వామి, రమేష్ గురుస్వామి బృందం స్వాములు ఎల్.ఎల్.బి శ్రీను, రైల్వే శ్రీనివాస్, స్వరాజ్, చరణ్ గౌడ్, బాబా అశోక్,శ్రీను మామ, సింగం రవి, బుల్లెట్ భాస్కర్, మల్లికార్జున్, వీరప్ప, మదన్ చారి, మహేష్, గోపి, తరుణ్, లలిత్‌తో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటి యువతకు కోసం ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం అభినందనీయం

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




కూకట్ పల్లి, డిసెంబర్ 21(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యువతలో నైపుణ్యాలను పెంచి వారి స్థాయికి తగ్గట్టుగా ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అల్లంశెట్టి పాపారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ ఎస్ డి రోడ్డు లో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ ఇన్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ కార్యక్రమానికి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి యువత ఏదో ఒక వృత్తి నైపుణ్యాన్ని సాధించి జీవితంలో స్థిరపడేలాగా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది అన్నారు. దీనికోసం రేవంత్ రెడ్డి గారి సర్కార్ 54 ఎకరాల్లో రూ 100 కోట్లు కేటాయించి స్కిల్ యూనివర్సిటీ ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ యూనివర్సిటీకి చైర్మన్గ ఆనంద మహీంద్రా వ్యవహరించడం శుభ పరిణామం అన్నారు. ట్రస్ట్ తరఫున పలువురు విద్యార్థులకు మెడికల్ రంగంలో శిక్షణ ఇచ్చి వారు జీవితంలో స్వయం సమృద్ధిని సాధించేలా చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులను రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ అల్లంశెట్టి కేశవరావు , గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ శోభన సెంటర్‌లో ఫుటోవర్ బ్రిడ్జ్ నిర్మించాలి

## భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై ఎఫ్ ఐ) డిమాండ్




కూకట్ పల్లి: డిసెంబర్ 21(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శోభన సెంటర్ ప్రాంతంలో పాదచారులకు రోడ్డు దాటేందుకు వీలుగా ఫుటోవర్ బ్రిడ్జిని నిర్మించాలని ఆదివారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్నే ప్రశాంత్, శ్రీనివాస్ నాయకులు చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలానగర్ శోభన సెంటర్ ప్రాంతంలో రోడ్డు దాటే క్రమంలో ప్రజలకు ప్రమాదకర కేంద్రంగా మారిందని, ప్రతి రోజు వందల మంది పాదాచారులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రాణాలను చేతిలో పెట్టుకుని రహదారి దాటాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బాలానగర్, ఫతేనగర్ రెండు డివిజన్ల మధ్య నుంచి వెళ్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని దాటేందుకు బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించిన క్రమంలోనే ఫ్లైఓవర్ కిందికి దిగే చోట శోభన బస్టాప్ ముందు మితిమీరిన వేగంతో దిగుతున్న వాహనాలు ఢీకొని రోడ్డు దాటుతున్న వారు మృత్యువాత పడుతుండటంతో ఫ్లైఓవర్ బ్రిడ్జి డివైడర్ పై గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు దాటే వారికి మరింత ఇబ్బంది ఏర్పాడింది. దీంతో గ్రిల్స్ ఎక్కి రోడ్డు దాటేందుకు మహిళలు, వృద్ధులు బాటసారులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు దాటాలంటే జంకుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో స్థానికులు ప్రమాదాల బారిన పడ్డి కొందరు గాయాల పాలవగా ఒక మరికొందరు మృత్యువాత పడ్డారు. శోభన సెంటర్ లో రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే డీవై ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పర్యాయాలు జీహెచ్ఎంసీ అధికారికలుకు, ప్రజా ప్రతినిధులకు సమస్యను విన్నమించినా ఫలితంలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానికులను, వామపక్షాలను ఏకం చేసి జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నర్సింగ్, బాలానగర్ మండల బాధ్యుడు రవీందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభన సెంటర్లో ఫుటోవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతి లభించినప్పటికీ నిర్మాణం చేపట్టక పోవటం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ప్రమాదాలు జరగకముందే ఫుటోవర్ బ్రిడ్జి నిర్మించాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగన్, పి శంకర్, సువర్ణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు సన్మానం చేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝరాసంగం డిసెంబర్ 21 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండలం తుమ్మనపల్లి గ్రామపంచాయతీకి ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్‌గా విజయం సాధించిన నేపథ్యంలో శనివారం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు గారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధి పట్ల కట్టుబడి పని చేయాలని సూచించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన ప్రాథమిక వసతుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఝరాసంగం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం, తుమ్మనపల్లి బిఆర్ఎస్ నాయకులు గ్రామ వార్డు సభ్యులు. పాల్గొన్నారు.



## మానవత్వం పరిమళించే సర్పంచ్‌కి స్వాగతం

### –ఐలాపురం గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పిరాల సురేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన కొండూరి కోటి బాబు

ములుగు జిల్లా :డిసెంబర్ 21 (వాయిస్ టుడే): ఏ రాజకీయ పార్టీ బలం లేకుండా మంచితనం నిజాయితీ కలిగిన వ్యక్తులు ఉంటే వారికి పట్టం కడతామంటూ ఐలాపురం గ్రామస్తులు బలపరిచి ఓటేసి గెలిపించుకున్న పేరాల సురేష్ సర్పంచ్ గా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలాపురం ఓ మారుమూల గిరిజన పల్లెటూరు. ఈ గ్రామం ఏర్పడిన దగ్గర్నుంచి ఎంతోమంది సర్పంచులు మారినా, అభివృద్ధి పనులు అంతంత మాత్రమే జరిగినా వారికున్న ప్రధాన సమస్య గ్రామానికి రవాణా సౌకర్యానికి ఆటంకంగా మారిన పక్కా రోడ్డు నిర్మాణం. ఈరోజుకి ఐలాపురం వెళ్లాలంటే మట్టిరోడ్డే దిక్కు గుంతలమయమైన ఈ రోడ్డుపై ప్రయాణం అంటే ఓ పెద్ద ప్రసహనమే. వర్షాకాలం వచ్చిందంటే వరదల మూలంగా రాకపోకలు బంద్ అయిన సందర్భాలెన్నో. విద్యావంతుడు నిస్వార్థపరుడు కలుపుగోలుతనం కలిగిన వ్యక్తిగా. గత కొంతకాలంగా పొదుపు సంఘాలతో పని చేస్తూ తన నాయకత్వ పఠిమతో తన గ్రామస్తుల అభిమానాన్ని చూరగొని, తన గ్రామస్తుల ప్రోద్బలంతో ఆఖరి నిమిషంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది. అభిమానమే పెట్టుబడిగా డబ్బు మద్యం లాంటి ప్రలోభాలకు తావివ్వకుండా రాజకీయ పార్టీలు బలపరిచిన అభ్యర్థులను కాకుండా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పిరాల.సురేష్ కు పట్టం కట్టిన ఐలాపురం గ్రామస్తులు అభినందనీయులు. మండల స్థాయిలను జిల్లా స్థాయిలను తనకున్న పలుకుబడి, పరిచయాలతో పాటు స్థానిక నాయకులు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అండదండలతో గ్రామంలోని సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని ఈ రోజు ఐలాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న పిరాల సురేష్ తన మనోగతాన్ని వెల్లడించారు.గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న గ్రామస్తుల కలలు ఫలించి. నూతన సర్పంచిగా విధులు నిర్వహించబోతున్న పిరాల సురేష్ కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## హైడ్రా కమిషనర్ గన్‌మెన్ ఆత్మహత్యాయత్నం

### గన్‌తో కాల్చుకున్నాడా..? ప్రమాదవశాత్తూ పేలిందా..?

### ఆర్థిక సమస్యలతోనే : హైడ్రా కమిషనర్ రంగనాథ్

హయత్‌నగర్, డిసెంబర్ 21 : హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్‌మెన్ తన ఇంటిలో గన్‌తో కాల్చుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యు లు వెల్లడించారు. బెట్టింగ్ యాప్‌ల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థిక ఇబ్బందులో కూరుకుపోవడమే ఆత్మహత్యాయత్నానికి ప్రధాన కారణమని అధికారులు అనుమానిస్తుండగా.. తమ కొడుకుకు ఆర్థిక సమస్యలేమి లేవని బాధితుడి తండ్రి పేర్కొన్నారు.

హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన వివరాలు పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మునగనూరు, సాయి సూర్యనగర్, రోడ్డు నం.3లో 2020బ్యాచ్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ముత్యాలపాయటి కృష్ణ చైతన్య(32), భార్యతో కలిసి నివాసముం టున్నాడు. సమీపంలోనే అతని తల్లిదండ్రులు నివాసముం టున్నారు. కాగా.. కృష్ణచైతన్య ప్రస్తుతం హైడ్రా కమిషనర్ రంగనాథ్ వద్ద గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఉదయం 6.30 గంటల సమయంలో భార్య ఇంటి పనుల్లో నిమగ్నమై ఉండగా.. కృష్ణచైతన్య గదిలో తన వద్ద ఉన్న పిస్టల్‌తో కాల్చుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం అతన్ని ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ కామినేని ఆస్పత్రికి వెళ్లి కృష్ణ చైతన్యకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, ఆస్పత్రి యాజమాన్యానికి సూచించారు. వైద్యానికి హైడ్రా చేయూత అందిస్తుందని బాధితుడి కుటుంబ సభ్యులకు హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చారు. తలలోకి బుల్లెట్ దూసుకుపోవడంతో న్యూరో సర్జన్స్ డాక్టర్ ఎంఏ జలీల్, డాక్టర్ సాయి శివ ఆధ్వర్యంలో కృష్ణ చైతన్యకు సర్జరీ చేశారు. 48 గంటల అనంతరం అతడి ఆరోగ్య పరిస్థితిపై వివరిస్తామని వైద్యులు వెల్లడించారు.

### వ్యక్తిగత సమస్యలతోనే ..

వ్యక్తిగత, ఆర్థిక సమస్యలతోనే కృష్ణచైతన్య ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. రెండేళ్ల క్రితం బెట్టింగ్, గేమింగ్ యాప్స్‌ల్లో కృష్ణ చైతన్య పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయినట్టు సమాచారం ఉందన్నారు. అప్పుల కారణంగా ఆయనకు వచ్చే జీతంలో అధిక భాగం కట్ అవుతుందని తెలిపారు. వ్యక్తిగత, ఆర్థిక సమస్యలతో మూడు నెలల క్రితం ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయా డని, కుటుంబ సభ్యులు హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు. ఫిర్యాదు ఇచ్చిన తరువాత కృష్ణచైతన్య తిరిగి ఇంటికి వచ్చాడని వివరించారు. విధులపట్ల అతడు అప్రమత్తంగా ఉం డడంతోపాటు ఎలాంటి ఇబ్బందులు లేవని, అధికారుల తోపాటు తోటి సిబ్బందితో మర్యాదగా, గౌరవంగా ఉంటూ విధులు ని ర్వహిస్తున్నాడని వెల్లడించారు.



## పండగలా పుస్తక ప్రదర్శన

### భారీగా తరలివచ్చిన సందర్శకులు.. యువత, చిన్నారులతో స్టాళ్లన్నీ కిటకిట

హైదరాబాద్: నిత్యం సెల్‌ఫోన్‌తో కుస్తీలు పడే యువత.. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో సందడి చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూస్తూ.. వాటిని షేర్ చేస్తూ బిజీగా ఉండే కుర్రకారు.. పుస్తకాల కొనుగోలుకు తరలివస్తున్నారు. నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో ఆదివారం పండగ వాతావరణం నెలకొంది.

### కుటుంబ సమేతంగా..

అటు కార్యాలయాలకు.. ఇటు విద్యాసంస్థలకు సెలవు రోజు కావడంతో సందడి రెట్టింపయింది. కుటుంబ సమేతంగా చిన్న పిల్లలను సైతం తీసుకుని బుక్ ఫెయిర్‌కి తరలివచ్చారు. సాధారణంగా సెలవు రోజుల్లో ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్ వైపు వెళ్లే దారులన్నీ బుక్ ఫెయిర్ వైపు మళ్లాయి. చిన్నారులతో పుస్తక ప్రదర్శనకు వచ్చి తల్లిదండ్రులు సందడిగా గడిపారు. పిల్లలకు సంబంధించిన కామిక్, యాక్టివిటీ పుస్తకాలను కొనుగోలు చేశారు. దీంతో బుక్ ఫెయిర్‌లోని స్టాళ్లన్నీ సందర్శకులతో కిటకిటలాడాయి.

### నవలలు అధికంగా..

బుక్ ఫెయిర్‌కి వస్తున్న వారిలో ఎక్కువగా యువత, వారిలోనూ మొదటిసారి పుస్తకం పఠనం చేస్తున్నవారే అధికంగా ఉన్నారు. వారంతా నవలలు చదవడానికి ఇష్టపడుతున్నారు. కేశవరెడ్డి రచించిన 'అతడు అడవిని జయించాడు, శ్మశానం దున్నేరు, మునెమ్మ నవలలతోపాటు రంగనాయకమ్మ, ప్రేమ్‌చంద్ కథలు, యండమూరి వీరేంద్రనాథ్, చలం, యద్ధనపూడి సులోచనారాణి రచించిన పుస్తకాలను అధికంగా కొనుగోలు చేశారు.

## పెట్రోల్‌బంక్‌లో రూ.88.65 లక్షలు మాయం

హైదరాబాద్: సికింద్రాబాద్ తిరుమలగిరిలోని పెట్రోల్ బంక్‌లో 18 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అక్కడ పనిచేసే ఇద్దరు సిబ్బంది 2024 ఆగస్టు నుంచి 2025 సెప్టెంబరు వరకూ రూ.88.65 లక్షలు పక్కదారి పట్టించినట్లు ఇటీవల అంతర్గత ఆడిటింగ్‌లో గుర్తించారు. యూపీఐ, క్రెడిట్‌కార్డుల ద్వారా జరిగిన చెల్లింపులను తమ వ్యక్తిగత ఖాతాల్లోకి మళ్లించుకొని యాజమాన్యానికి నష్టం కలిగించినట్లు నిర్ధారణకు వచ్చారు. ఇంధన విక్రయాలతో వచ్చిన సొమ్మును సొంత అవసరానికి వాడుకోవటంపై బంక్ యజమాని సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వాట్సాప్ యూజర్లకు సజ్జనార్ సీరియస్ వార్నింగ్.. 'ఘోస్ట్ పేయిరింగ్'తో మీ డేటా మటాష్!

హేయ్.. మీ ఫోటో చూశారా? లేదా మీ గురించి ఎవరో ఇలా రాశారు..? అంటూ మీ వాట్సాప్‌కు ఏదైనా లింక్ వచ్చిందా? అది మీ స్నేహితులు లేదా బంధువుల నుంచి వచ్చినా సరే.. పొరపాటున కూడా క్లిక్ చేయకండి. మీరు చేసే ఆ ఒక్క క్లిక్ మీ వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకర్ల పరం చేస్తుందని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు 'ఘోస్ట్ పేయిరింగ్' అనే సరికొత్త టెక్నాలజీని ఉపయోగించి ప్రజలను దోచుకుంటున్నట్లు సజ్జనారు తెలిపాడు.

### అసలేమిటీ 'ఘోస్ట్ పేయిరింగ్' స్కామ్?

సాధారణంగా మనం వాట్సాప్ వెబ్‌ను కనెక్ట్ చేయాలంటే %రు=% కోడ్ స్కాన్ చేయాలి లేదా OTP ఎంటర్ చేయాలి. కానీ ఈ మోసంలో: హ్యాకర్లు పంపిన లింక్‌ను మీరు క్లిక్ చేయగానే ఒక నకిలీ వాట్సాప్ వెబ్ పేజీ ఓపెన్ అవుతుంది. మీరు ఆ పేజీని చూడగానే, మీకు తెలియకుండానే మీ వాట్సాప్ ఖాతా హ్యాకర్ల డివైజ్‌కు కనెక్ట్ అయిపోతుంది. దీని కోసం వారికి మీ ఫోన్ భౌతికంగా అవసరం లేదు, కనీసం OTP కూడా అడగరు. అందుకే దీన్ని 'ఘోస్ట్ పేయిరింగ్' అని పిలుస్తున్నారు.

### వ్యక్తిగత డేటా హ్యాకర్ల చేతికి చిక్కితే ఏం జరుగుతుంది?

మీ చాటింగ్స్, పర్సనల్ ఫోటోలు, వీడియోలు అన్నీ హ్యాకర్లు చూడగలరు. మీ కాంటాక్ట్ లిస్ట్ దొంగిలించి, మీ పేరుతో ఇతరులకు మెసేజ్ లు పంపి డబ్బులు అడుగుతారు. చివరకు మీ వాట్సాప్ ఖాతాను మీరే వాడలేకుండా వారు లాక్ చేసే ప్రమాదం ఉంది.

### సజ్జనార్ సూచించిన జాగ్రత్తలు ఇవే:

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ఉండేందుకు ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా గుర్తుతెలియని వ్యక్తుల నుంచి లేదా అనుమానాస్పద నంబర్ల నుంచి వచ్చే ఎలాంటి లింకులను క్లిక్ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ పొరపాటున లింక్ ఓపెన్ చేసినా, మీ వాట్సాప్ సురక్షితంగా ఉందో లేదో తెలుసుకోవడానికి వెంటనే వాట్సాప్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి Linked Devices ఆప్షన్‌ను తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని కోరారు. అక్కడ మీకు తెలియని లేదా మీది కాని వేరే ఏదైనా డివైజ్ లాగిన్ అయి కనిపిస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే దానిని Logout చేయాలని ఆయన హెచ్చరించారు.

# మహాత్మా గాంధీ పేరు తొలగింపు ప్రజాస్వామ్యంపై దాడి : మిద్దెల జితేందర్

హైదరాబాద్ : వాయిస్ టుడే ) రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

జితేందర్ మాట్లాడుతూ.. "గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే మహాత్మా గాంధీ ఆశయాలతో ప్రారంభమైన ఈ పథకం దేశ చరిత్రలోనే అత్యంత కీలకమైన సామాజిక భద్రతా పథకం. 2005లో పార్లమెంట్ ఆమోదం పొందిన ఈ పథకం 2006 ఫిబ్రవరిలో మొదటగా కొన్ని జిల్లాల్లో ప్రారంభమై, 2008 నాటికి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది" అని గుర్తు చేశారు.

ఈ పథకం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి హామీ కల్పించబడిందని, దీని వలన గ్రామీణ ప్రాంతాల్లో వలసలు గణనీయంగా తగ్గాయని తెలిపారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగడంతో పాటు గ్రామీణ జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు. "నీటి సంరక్షణ పనులు, చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ రహదారుల నిర్మాణం, వ్యవసాయ పనుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైంది. మహిళా కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి లభించడం ఈ పథకంలోని మరో ముఖ్యమైన




అంశం" అని జితేందర్ వివరించారు.

అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని ఆయన ఆరోపించారు. "పనిదినాలు తగ్గిపోవడం, కూలీలకు వేతనాలు నెలల తరబడి ఆలస్యం కావడం, నిధుల కోతలు వంటి సమస్యలతో పథకం అసలు ఉద్దేశ్యం దెబ్బతింటోంది. పైగా మహాత్మా గాంధీ పేరు తొలగించడం అనేది ఆయన త్యాగాలను, ఆశయాలను, దేశ స్వాతంత్ర్య ఉద్యమ విలువలను అవమానించడమే" అని మండిపడ్డారు.

ఇది కేవలం పేరు తొలగింపు అంశం కాదని, దేశ ప్రజాస్వామ్య విలువలపై దాడిగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని ఆయన స్పష్టం చేశారు. "గాంధీజీ పేరు లేకుండా గ్రామీణ ఉపాధి పథకం అనేది ఆత్మలేని పథకమే" అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసి, పనిదినాలు పెంచి, కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని జితేందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ్ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా తమ నిరసన వ్యక్తం చేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం 22 డిసెంబరు 2025



## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

### సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు..

నాగార్జునసాగర్, డిసెంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి: వైఎస్సార్‌సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలో ఆదివారం ఆయన అభిమానులు, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళు, బ్రెడ్‌ను పంపిణీ చేసి. రోగుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటూ వారికి మనోధైర్యం కల్పించిన కార్యకర్తలు, పుట్టినరోజును సేవా దినంగా మలిచారు.అనంతరం హిల్ కాలనీ మెయిన్ బజార్‌లో కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా కొనసాగించారు. ఈ సందర్భంగా జై జగన్ నినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగింది.పేదలు, బలహీన వర్గాల పట్ల వైయస్ జగన్‌కు ఉన్న మానవతా దృక్పథాన్ని గుర్తు చేస్తూ, పుట్టినరోజును సేవా దినంగా మలిచామని జగన్ అభిమానులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితం కాకుండా తెలంగాణలోనూ వైయస్ జగన్‌కు ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదని, ఆయన పట్ల ఉన్న అభిమానమే ఈ వేడుకలకు నిదర్శనమని అభిమానులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాళ్ల విజయ్, పుల్లారావు, బద్రి, చందులాల్, శివ, రమణ, వెంకటేష్, సురేష్, రాయపూడివిజయ్, నాని, శివ నాయక్, కార్తీక్, వర్షిత్, రాము, భరత్, విష్ణు, రాహుల్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి



### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి నరసింహ గౌడ్ డిమాండ్

మక్తల్ డిసెంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి: నారాయణపేటకు చెందిన జర్నలిస్టులపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు తమకు సకాలంలో బస్సులు నడపడం లేదని ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేస్తుంటే కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్టులపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో న్యాయం కోసం పోరాటం చేసే ప్రతి ఒక్కరి పైన కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటైందని ఆయన అన్నారు సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల పైన అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు అక్రమ కేసులు పెట్టిన నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలి అని ఆయన డిమాండ్ చేశారు విద్యార్థులకు సరైన సమయంలో బస్సులు నడిపించాల్సిన డిపో మేనేజరు జర్నలిస్టులపై కేసులు పెట్టి తప్పించుకోవాలని చూడడం అన్యాయమైన్నారు ఇప్పటికైనా పోలీస్ అధికారులు విచారణ జరిపించి జర్నలిస్టులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి లేని పక్షంలో వారికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలను చేపడుతుందని ఆయన స్పష్టం చేశారు.



## పెండింగ్ డిఏలను విడుదల చేసి పిఆర్సి ని వెంటనే విడుదల చేయాలి

### టిఎస్యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్

సిరిసిల్ల, వాయిస్ టుడే న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 21 : పెండింగ్ డిఏ లను విడుదల చేసి పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్ అన్నారు. జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం అధ్యక్షులు పర్కాల రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన సత్యానంద్ మాట్లాడుతూ, 5 డిఏ లు పెండింగ్ లో ఉన్నాయని, పిఆర్సి ఊసేలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే 5 డిఏ లను విడుదల చేసి అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ తో పిఆర్సి వెంటనే ప్రకటించా లని, సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విద్యా హక్కు చట్టం లో సవరణ చేసి టెట్ నుండి ఉపాధ్యాయులకు మినహా యింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరొక అతిథి గా హాజరైన గోల్కొండ శ్రీధర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాల లో అనేక సమస్యలు రాజ్య మేలు తున్నాయని, ప్రభుత్వ పాఠశాల లను పరిరక్షించేందుకు ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, ఉపాధ్యక్షుడు గుండమ నేని మహేందర్ రావు,పూర్వ అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్,ఎం ఎస్ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బెజగం సురేష్,ఎం ఎస్ టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శ్రీనివాస్ జిల్లా కార్యదర్శులు పాముల స్వామి,కొత్వాల్ ప్రవీణ్,తిరుపతి జాదవ్,కోటగిరి లక్ష్మణ్ ,అదెపు శివ కుమార్,ఎలగొండ రవి,పొలాస మల్లేశం,వంగ మల్లేశం వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్‌లను సన్మానించిన మజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ. చంద్రశేఖర్

ఝురాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 21: జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల,గ్రామాలకుఝురాసంగం. చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లను ఆదివారం మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ తన క్యాంపు కార్యాలయంలో పూలమాలలతో సన్మానించారు. ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేయాలని సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

సిరిసిల్ల, వాయిస్ టుడే న్యూస్బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 21 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు ను కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మార్చి వేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ,పీసీసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ చిత్ర పటాల తో నిరసన తెలిపారు. కార్యక్రమం లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,%ణజజ% ప్రెసిడెంట్ సంగీతం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యు%శీ% జయం పంతులు,ఏఎంసీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్,బ్లాక్ కాంగ్రెస్ సుర దేవరాజు,మండల కాంగ్రెస్,టౌన్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాష్, జిల్లా, స్థానిక నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలే లక్ష్యంగా సర్పంచ్ లక్ష్మీ తిరుపతి

### ప్రమాణ స్వీకారానికి ముందే గ్రామాభివృద్ధికి అడుగులు



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా డిసెంబర్-21 వాయిస్ టుడే: గ్రామంలో ఎన్నికల కు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తిగా నెరవేరుస్తానని మంచిరామి గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ఉప్పు లక్ష్మి తిరుపతి పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందే ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా తన సొంత నిధులు యాభై వేల రూపాయలు వెచ్చించి వాగులో మంచినీటి పైపులైను వేసి ఇంటింటికి మంచిది నీటి సరఫరాను ప్రజలకు అందించారు. అనంతరం మంచరామి గ్రామం నుండి కనుకుల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు,చెత్తను జెసిబి సహాయంతో తొలగించి రోడ్డుపై రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేపట్టారు. ఇంటింటికి వెళ్లి మంచినీటి సరఫరాను స్వయంగా పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి రంగులు వేయించారు. సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తానని పేర్కొన్నారు. మంచిరామి సర్పంచ్ గా తనకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు..

## రవీంద్రభారతిలో డిసెంబర్ ముప్పైన ముదిరాజ్ సర్పంచులకు ఘన సన్మానం

### చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా డిసెంబర్-21 వాయిస్ టుడే : రాష్ట్రంలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ వార్డు సభ్యులుగా గతంలో ఎప్పుడు లేని విధంగా ముదిరాజులు అద్భుతమైన విజయాలు సాధించడం జరిగినది. వెనకబడిన వర్గాలకు కేటాయించిన స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో ముదిరాజులు నిలబడి గెలిచి రాష్ట్రంలో ముదిరాజులకు గుర్తింపు తెచ్చే విధంగా విజయం సాధించిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.గెలుపొందిన వారందరిని సత్కరించి సన్మానం చేయాలని ఉద్దేశంతో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. గతంలో కంటే ఈ ఎన్నికలలో రెట్టింపు సంఖ్యలో సర్పంచులుగా విజయం సాధించారని అన్నారు.ముదిరాజ్ కోపరేటివ్ కార్పొరేషన్ సారధ్యం లోని ముదిరాజ్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పశుసంవర్ధక, క్రీడా, యువజన, మత్స్యశాఖ మాత్యులు వాకిటి శ్రీహరి ముదిరాజు, చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు పలు పార్టీల జిల్లా అధ్యక్షులు సంఘాల ముఖ్య నాయకులందరూ హాజరవుతారని తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్రంలో అధిక సంఖ్యలో ముదిరాజులు సర్పంచిగా గెలవడం రాజకీయ చైతన్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. గ్రామాలే రాజకీయాలకు పట్టు బొమ్మని గ్రామ స్థాయి నుండి ముదిరాజులను బలోపేతం చేసి ముదిరాజులలో రాజకీయ మార్పు తీసుకురావటమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. రాజకీయ మార్పు లో భాగంగా రాష్ట్రం నుండి సర్పంచులు అందరిని రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ రాజకీయాలలో ఆదర్శంగా నిలబడే విధంగా గెలుపొందిన సర్పంచులను ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఈ నెల ముప్పైన రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే మున్సిపల్ జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో కూడా ఈ విధానం కొనసాగి గ్రామ మండల జిల్లా స్థాయిలో ముదిరాజులను రాజకీయాలలో బలమైన శక్తులుగా మార్చి రాష్ట్ర రాజకీయాలలో కీలకమైన వ్యక్తులుగా ముదిరాజులు ఎదిగే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్ ముదిరాజ్, డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, డి ఎల్, పాండు ముదిరాజ్, సలేంద్ర శివయ్య ముదిరాజ్, అల్లు జగన్ ముదిరాజ్,మద్దెల సంతోష్ నిజ్జన రమేష్ ముదిరాజ్,బోళ్ల కరుణాకర్ ముదిరాజ్, బొజ్జ నారాయణ ముదిరాజ్, బొమ్మవేణి రాజు ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్, మేర వేణు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## లోక్ అదాలత్‌లతో సమన్యాయం సాధ్యం: జడ్జి దుర్గం గణేశ

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా డిసెంబర్-21 వాయిస్ టుడే : లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ఆదివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు మూడు వందల కేసులు పరిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, ఆవుల లక్ష్మీరాజం, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్ , ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, రుద్రారపు నర్సయ్య, వేముల స్నేహ, మడూరి పృథ్వీ, రాహుల్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..



## మోడర్న్ కబడ్డీ జిల్లా స్థాయి సెలెక్షన్స్ విజయవంతం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 21:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మోడర్న్ కబడ్డీ జిల్లా స్థాయి సెలెక్షన్స్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం లో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకే మధు, వార్డు మెంబర్ కార్తీక్, జంకే లావణ్య, మల్లేశం హాజరై క్రీడాకారుల ను ఉత్సాహ పరిచారు.ఈ సందర్భంగా మోడర్న్ కబడ్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి తడకల సురేష్, కార్యవర్గ సభ్యులు విక్కుర్తి అంజయ్య, సందేల నరేష్, చిలుక ప్రభాకర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయి సెలెక్షన్స్ సందర్భంగా హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకే మధు గారి అమ్మగారి జ్ఞాపకార్థంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు రూ.10,000/- విలువ గల జెర్సీలను అందజేశారు.ఈ జిల్లా స్థాయి సెలెక్షన్స్‌లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26 నుండి ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి మోడర్న్ కబడ్డీ క్రీడా పోటీలలో పాల్గొంటారని జిల్లా ప్రధాన కార్యదర్శి తడకల సురేష్ తెలిపారు.

## తపస్ జిల్లా అధ్యక్షుడిగా నరసింహ

### జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.రవీందర్ ఎన్నిక



మక్తల్ డిసెంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చంద్రకంటి నరసింహ, బొమ్మన్ పాడ్ రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని శిశుమందిర్ పాఠశాలలో షేర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా శ్రీనివాస్ గౌడ్, ఎన్నికల పర్యవేక్షకులుగా వెంకట్ రెడ్డి, గుంపు బాలరాజ్ హాజరై ఎన్నికలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా బాధ్యులు 13 మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జాతీయ భావజాలం గల సంఘానికి జిల్లా బాధ్యులుగా ఎంపిక కావడం అదృష్టమని, అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తామని ఉపాధ్యాయులకు నిరంతరం అందుబాటులో ఉంటూ తపస్ సంఘ వికాసానికి నిరంతరం పాటుపడతామని తెలిపారు.

# పాలకవర్గాల ప్రమాణస్వీకారానికి పంచాయతీలు ముస్తాబు

ఝురాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 21 : ఝురాసంగం మండలంలో గ్రామాల్లో ఎన్నికల హడావిడి ముగిసింది. గత రెండేళ్లకు పైగా సర్పంచులు లేక గ్రామ పాలన కుంటుపడిన విషయం తెలిసిందే. తాజా ఎన్నికల్లో నూతన సర్పంచులు ఎన్నికైన సందర్భంగా, రాబోయే ఐదేళ్లపాటు గ్రామాభివృద్ధికి తమ సేవలను అంకితం చేస్తామని సంకల్పంతో, ప్రమాణ స్వీకారానికి ముందు పంచాయతీ భవనాలను శ్రద్ధగా ముస్తాబు చేస్తున్నారు.

మండల వ్యాప్తంగా 33 గ్రామ పంచాయతీలు ఉండగా, రెండుచోట్ల ఏకగ్రీవం జరిగింది. మిగతా 31 పంచాయతీలకు ఎన్నికల ద్వారా సర్పంచులు విజయం సాధించారు. ఇటువంటి సందర్భంలో పంచాయతీల వద్ద నూతన పలకల ఏర్పాటు, భవనాల అలంకరణ, శుభ్రత




కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.

ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20వ తేదీన జరగాల్సిన ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని 22వ తేదీ సోమవారం వరకు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎల్గోయి, చిల్లేపల్లి, మార్చ్ నూర్, కొల్లూర్, తుమ్మనిపల్లి, బొప్పనపల్లి, కుప్పానగర్ వంటి అనేక గ్రామ పంచాయతీల భవనాలు నూతన సర్పంచుల ఆధ్వర్యంలో ముస్తాబు అయ్యాయి. గ్రామాల్లో శోభాయమానంగా మెరిసిపోతున్న పంచాయతీ భవనాలు ప్రజల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. సోమవారం జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రతి గ్రామస్థుడూ హాజరై ఆశీర్వదించాలని నూతన సర్పంచులు పిలుపునిస్తున్నారు. మీ ఆశీర్వాదాలు, మార్గదర్శక సూచనలు అత్యంత అవసరమని, ప్రజల నమ్మకంతో %-% సహకారంతో గ్రామాభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేస్తామని వారు తెలుపుతున్నారు. ఈ జోష్‌తోనే కొత్త పాలకవర్గాలు గ్రామాల పురోగతికి కృషి చేస్తాయని ఆశిద్దాం.



# రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన నాయకుడు భువనగిరి ఎంపీ చామల

### పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):- 18వ లోక్‌సభ శీతాకాల సమావేశాల పనితీరు నివేదికలో తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన నాయకుడు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నెంబర్ 1 గా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం రోజు పెద్ద అంబర్పేట్ ఎంపీ క్యాంప్ ఆఫీస్ లోమర్యాదపూర్వకంగా భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి ఘనంగా సన్మానించిన కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ తో పాటు,రాష్ట్ర సేవా కార్యదర్శి పిట్టల బాలరాజు, మహమ్మద్ అతార్, బాలేశ్వర్, రాచమల్ల రమేష్ పాల్గొనడం జరిగింది.

# రూ.1.58 కోట్ల బకాయిలు కట్టించి.. భాగస్వామికి టోకరా



హైదరాబాద్: వ్యాపారంలో భాగస్వామిని చేర్చుకుని కంపెనీ బకాయిలు కట్టించి చివరకు మోసగించిన వ్యవహారంపై హైదరాబాద్ సీసీఎస్‌లో కేసు నమోదైంది. కేసు వివరాలు.. హయత్‌నగర్‌లోని రాఘవేంద్రనగర్‌కు చెందిన రామిని వెంకటేశ్వర్లును ఇష్నా ఫిగిటల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఎండీ వంశీ కిశోర్, డైరెక్టర్లు పరిటాల దేవనాథ్ రాఘవేంద్ర, పరిటాల మధుసూదన్‌రావు కలిశారు. తమ కంపెనీ బ్రాండ్‌తో నడిచే ఇష్నా మార్ట్ వ్యాపారంలో చేరాలని, డైరెక్టర్‌గా నియమించి నెలకు రూ.లక్ష వేతనంతో పాటు కంపెనీ షేర్లలో 5 శాతం వాటా ఇస్తామని చెప్పారు. వారి సూచనతో వెంకటేశ్వర్లు 2023లో డైరెక్టర్‌గా చేరాడు. సరకుల కొనుగోలుకు నిధుల కొరత వచ్చింది. దీంతో వంశీకిశోర్, దేవనాథ్, మధుసూదన్.. సరకు కొనుగోలుకు తాత్కాలికంగా సర్దుబాటు చేయాలని, లాభాలొచ్చాక ఇస్తామని వెంకటేశ్వర్లును కోరగా ఆయన రూ.1.58 కోట్లు చెల్లించాడు. అనంతరం ఆయనను కంపెనీ నుంచి తొలగించారు. వెంకటేశ్వర్లు డిజిటల్ సంతకాలనూ ఫోర్జరీ చేశారు. ఫిబ్రవరి 2న జరిగిన ఇష్నా ఫిగిటల్ బోర్డు మీటింగులో కంపెనీ షేరు విలువను రూ.10 నుంచి రూ.9,970కి పెంచుతున్నట్లు ఒక తీర్మానం చేశారు. సమావేశానికి వెంకటేశ్వర్లు హాజరవకున్నా వచ్చినట్లుగా మాయచేశారు. అతని షేర్లను తగ్గించారు. బాధితుడి ఫిర్యాదుతో వంశీ కిశోర్, దేవనాథ్ రాఘవేంద్ర, మధుసూదన్‌రావు మీద కేసు నమోదైంది.



# సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న జూనియర్ ఏఎన్ఆర్

### దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దండు నాగేశ్వరరావు

### అందులువికలాంగులకు దుప్పట్లు పండ్లు పంపిణీ

నాగార్జునసాగర్ డిసెంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి : సేవా కార్యక్రమాలలో ముందు ఉండే జూనియర్ ఏఎన్ఆర్ దండు నాగేశ్వరరావు అందులు వికలాంగులకు , వృద్ధులకు,దుప్పట్లు పండ్లు , ఆహార పదార్థాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర కళాపరిషత్ వ్యవస్థాపకులు దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు మాచర్ల మండలంలోని పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారని ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జేజేరావు అభిమానులు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనేకమంది వృద్ధులకు అందులు,వికలాంగులకు దుప్పట్లు ఆహార పదార్థాలు పంపిణీ చేశారు.

# వెలికట్టలో అత్యధిక ఓటు సాధించిన రమేష్



తొర్రూరు, డిసెంబర్ 21 వాయిస్ టుడే :: ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వెలికట్ట గ్రామంలో 6వ వార్డులో ముగ్గురు బరిలో నిలవగా గ్రామానికి చెందిన వీరమనేని రమేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియోజకవర్గంలోని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అవార్డులో మొత్తం 260 ఓట్లు పోలింగ్ కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ 200 ఓట్లు దక్కించుకున్నారు. దీంతో ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తొర్రూరు కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో రమేష్ ను అభినందించారు.

# బాధిత కుటుంబాలకు అండగాఉంటాం



తొర్రూరు, డిసెంబర్ 21 వాయిస్ టుడే : బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎంపిటిసి ముద్దం విక్రం రెడ్డి తెలిపారు. మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన రాగి తిరుమల చారి మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపిటిసి బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఆ కుటుంబానికి బియ్యం, ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. బాలిక కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటానని, ప్రజల బాధల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని స్పష్టం చేశారు.

# సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి



బోయినపల్లి డిసెంబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల రెండవ సాధారణ సర్పంచ్ ఎన్నికలు జరగగా బోయిన్పల్లి మండల నూతన సర్పంచులు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బోయినపల్లి సర్పంచ్ నల్లమోహన్, తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కౌడగానీ వెంకటేష్, సహాయ కార్యదర్శిగా కట్ట గోవర్ధన్, కోశాధికారి జంగం అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా కొప్పుల లావణ్య, సుద్దాల మధు, ఇల్లందుల రాజేశం, చింతలపల్లి కవిత, ఇరువాలా సంధ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# నేడే నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం

### గ్రామపంచాయతీలో అవినీతికి అడ్డుకట్టపడేనా

### నూతన సర్పంచ్ ల పైన గ్రామాల ప్రజల ఆశలు

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 21: మండలంలోని 23 గ్రామాలలో నేడు నూతన సర్పంచులతో పాటు పాలకవర్గం కొలువు తీరనుంది. గత రెండేళ్లుగా సర్పంచులు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోవడంతో పాటు పంచాయతీల్లో అవినీతి ఎక్కువ అయింది. దీంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురై ఎవరికి చెప్పుకోలేని స్థితిలో ఉన్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా నియామకమైన అధికారులు వారి వారి శాఖలలో పని భారం కూడా ఎక్కువ ఉండడంతో గ్రామపంచాయతీలను పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడ్డ సంఘటనలు చాలానే ఉన్నాయి. దీనికి తోడు కార్యదర్శులు మల్టీ పర్పస్ వర్కర్లపై ఆధారపడడం పని భారం కార్యదర్శులు తగ్గించుకోవడంతో మల్టీపర్పస్ వర్కర్లు ప్రతి దాంట్లో అవినీతికి పాల్పడుతూ అందిన కాడికి దండుకున్నట్టు గుసగుసలు వినపడ్డాయి. మల్టీపర్పస్ వర్కర్లపై ఆధారపడడంతో కొన్ని గ్రామాలలో ప్రజలకు కార్యదర్శి తెలవకపోవడం గమనార్హం. నూతనంగా ప్రమాణస్వీకారం చేయబోతున్న సర్పంచులు గ్రామపంచాయతీలలో జరిగే అవినీతికి అడ్డు కట్ట వేసి గ్రామ ప్రజలకు చేరువవుతూ గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ముదిరాజులు మరిన్ని పదవులు చేపట్టి సత్తా చాటాలి

### నూతన సర్పంచ్ వార్డు సభ్యుల ను సన్మానించిన ముదిరాజ్ కులస్తులు

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 21: రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్ లు ఐక్యత తో ఉండి ముదిరాజ్ ల సత్తా చాటాలని ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల రమేష్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నల్లమోహన్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గెలుపొందిన ముదిరాజ్ కులస్తులు వార్డు వార్డు సభ్యుల గెలవడంతో మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నల్ల మోహన్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులమందరం ఐక్యతతో ఉండి మరిన్ని పదవులు చేపట్టాలని కోరారు అనంతరం పిట్టల రమేష్ మాట్లాడుతూ రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులు సత్తా చాటాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పండుగరమేష్,నాయకులు రెడ్డవేణి రాజు,బొజ్జ శేఖర్, రాజనర్సు, రమేష్, తిప్పరవేణి కనకయ్య,పిట్టల రమేష్,బొజ్జ ప్రభాకర్,సంఘ సభ్యులు ఉన్నారు.




# ఫిట్ ఇండియా మిషన్‌లో భాగంగా సండేస్ ఆన్ సైకిల్ ప్రోగ్రామ్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 21: ఫిట్ ఇండియా మిషన్ లో భాగంగా ఆదివారం రోజు తేదీ 21 డిసెంబర్ 2025 న సండేస్ ఆన్ సైకిల్ ప్రోగ్రామ్ సిరిసిల్ల మినీ స్టేడియం నుండి రాజీవ్ నగర్ బైపాస్ రోడ్డు వరకు అక్కడినుండి తిరిగి మినీ స్టేడియం వరకు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ రాందాస్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఖేలో ఇండియా సెంటర్ కు సంబంధించిన కోచ్ లు కబడ్డీ బాయ్స్, మినీ స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ జాతర భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్క,సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో ఆదివారం సెలవు దినం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో స్వామి వారిని దర్శించు కున్నారు.భక్తులు ముందస్తుగా స్వామి వారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకుని,అభిషేకాలు, అన్న పూజలు, చండీ హోమం, సత్య నారాయణ వ్రతం, నిత్య కళ్యాణం, కుంకుమ పూజలు తదితర వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొని తమ మొక్కులు చెల్లించు కున్నారు.జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.



# సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటిన బీసీలు

తొర్రూరు, డిసెంబర్ 21 వాయిస్ టుడే : తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీసీ కులస్తులు 51 శాతం సర్పంచ్లుగా గెలిచి సత్తా చాటారని మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్య తో కలిసి ఆయన మాట్లాడుతూ ఈ సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు బిసి వాదాన్ని బలపరిచి తీర్పునిచ్చారని అన్నారు. ఎక్కువ స్థానాలు బీసీలు కైవసం చేసినందుకు అభినందనలు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా బీసీ, ఎస్సీ,ఎస్టీ సభ్యులందరూ ఐకమత్యంతో ఉండి అధిక సంఖ్యలో గెలుపొందాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 21 శాతం మాత్రమే బీసీలకు సర్పంచి సీట్లు కేటాయిస్తే బీసీ లందరూ కూడా అధిక జనరల్ స్థానాల్లో ధైర్యంతో ముందు బడి నిలబడి రాష్ట్రవ్యాప్తంగా 51 శాతం సర్పంచులుగా గెలిచి బీసీ వాదాన్ని బలపరిచారని తెలిపారు.సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీసీల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తూరు రమేష్, దొనక ఐలయ్య, కుమారస్వామి, సుధాకర్, స్వామి, పోదునూరి సుధాకర్, బౌరిశెట్టి అల్లా బాబు, అన్నపురపు వెంకన్న గౌడ్, బుర్రి సత్యనారాయణ,ఎదునూరి శ్రీనివాస్, పుప్పాల మధు, పాము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.




# ఘనంగా LIC AOI ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్, (వాయిస్ టుడే న్యూస్): జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి ఆఫీస్ ముందు ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ అధ్యక్షులు మీగడ.లింగన్న ఆధ్వర్యంలో 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పతాక ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎల్ఐసి లో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ 100% తీసుకురావడాన్ని వ్యతిరేకించాలని ఏజెంట్లు ఐక్యతతో దీనిపై సమర్థంగా పోరాడి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. FDI వల్ల ఏజెంట్లకు మరియు పాలసీదారుల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో CITU నాయకులు సమ్మెట.రాజమౌళి,కుంట నాగన్న ICU నాయకులు నవీన్ కుమార్ NFI FWI వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పి ఉపేంద్ర నరసింహ రావు LIC వరంగల్ డివిజన్ అధ్యక్షులు కమటం.స్వామి రాష్ట్ర నాయకులు కొలిపాక.ఆంజనేయులు బ్రాంచ్ ట్రెజరర్ తీగల.రాజేందర్ బ్రాంచ్ సభ్యులు పాల్గొన్నారు